# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

## National Cadet Corps (NCC) Awareness Program

**Organized by MITS**

**25 October 2016**




***Submitted by:*** **Dr. N. Naveen Kumar, Assistant Professor, Dept of Computer Applications, MITS .**

National Cadet Corps – Awareness Program was conducted on 25-10-2016 in main seminar hall, from 3.00 pm to 5.00 pm. A good number of students attended the program, (more than 300 students). Captain P. Ravindrnath Reddy, Chief Guest, gave a very good speech on diverse issues like importance of NCC, leadership, Qualities, Different Camps in NCC and Opportunities after Completion of NCC.

Dr. N. Naveen Kumar delivered opening remarks and represented state of affairs and Criteria of NCC Cadet rules, Regulations, and Importance of C- Certificate with ‘A’, ‘B’,’C’ grade. Dr. G. Hampamma, Vice Principal, was chair person for the program. She delivered a speech on the awareness on NCC.

**Paper Clips:**

### ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఎన్ఎసిసి దోహదం




మిట్స్‌లో విద్యార్థులకు ఎన్‌సిసిపై అవగాహన ఇస్తున్న దృశ్యం

కురబలకోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :
ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఎన్‌సిసి దోహదపడుతుందని ఎన్‌సిసి అధికారి రవీంద్రనాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఎన్‌సిసిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్ వంటి సంస్థలు దేశాభివృద్ధి కోసం దోహదపడుతున్నాయన్నారు. అటువంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఈ సర్టిఫికెట్టు ప్రాదాన్యత కల్పిస్తారన్నారు. ఎన్‌సిసి క్యాంపులు గురించి ఆయన వివరించారు. ఎన్‌సిసిలో శిక్షణ పొంది సి సర్టిఫికేట్‌లో బిగ్రేడ్‌ను పొందిన వారికి ఉద్యోగ రిజర్వేషన్లు సౌకర్యం వర్తిస్తుందన్నారు. ఎన్‌సిసిలో చేరడం వల్ల అక్షర అభివృద్ధి, సహనం, మంచి నడవడిక, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, ఎన్‌సిసి కోఆర్డినేటర్ నవీన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

Wed, 26 October 2016
epaper.vaartha.com//c/14190046

# 'దేశాభివృద్ధికి ఎన్‌సిసి దోహదం'

మదనపల్లె, అక్టోబర్ 25: భారతదేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పాటు చేసిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి)లోని ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎర్‌ఫోర్స్ విభాగాలు దేశాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని మదనపల్లె బిటి కళాశాల 35(ఏఎస్) బెటాలియన్ ఎన్‌సిసి అధికారి పి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసిపై మిట్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఎంత అవసరమో, ఎన్‌సిసి కూడా అంతే అవసరమన్నారు. ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల స్థాయి వరకు ఏ నుంచి సి వరకు సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ పద్ధతిలో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా చదువులో చురుగ్గా, దేహదారుఢ్యం, విద్యాప్రమాణాకాల విలువలు క్లుప్తంగా వివరించారు. అంతేకాకుండా విద్యార్థి దశ నుంచి దేశ సరిహద్దుల్లో పోరాడే శక్తి సామర్థ్యాలపై పూర్తిస్థాయిలో శిక్షణ, వివిధ ప్రాంతాలకు క్యాంపుల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్‌సిసి శిక్షణ పొంది గ్రేడ్-బి, గ్రేడ్-సి సర్టిఫికెట్లతో భారతసైనిక దళాల్లో, వివిధ విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్‌సిసిలో చేరడం ద్వారా యువత అక్షర అభివృద్ధి, సహనం, క్రమశిక్షణ, లీడర్‌షిప్ వంటివి అలవడతాయన్నారు. ఈ సదస్సులో మిట్స్ వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, కళాశాల ఎన్‌సిసి కోఆర్డినేటర్ డాక్టర్ నవీన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.





మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న బిటి కళాశాల ఎన్‌సిసి అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి ★ హాజరైన మిట్స్ విద్యార్థులు

# క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ

**కురబలకోట, న్యూస్‌టుడే:** ఎన్‌సీసీ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందని మిట్స్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హంపమ్మ, 35(ఏఎస్) బెటాలియన్ అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ పి. రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మిట్స్‌లో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎన్‌సీసీపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన ఆ దళాల్లో ఉద్యోగం సాధించాలంటే అందుకు తగిన తర్ఫీదు కావాలన్నారు. అయితే ఆ తర్ఫీదును ఇవ్వడమే కాకుండా ఎన్‌సీసీలో 'సి' సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఎన్‌సీసీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ సమన్వయకర్త నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హంపమ్మ



కార్యక్రమానికి హాజరైన ఇంజినీరింగ్ విద్యార్థులు